# నిస్సీ
# జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

సెప్టెంబర్ - 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## నిజమైన స్వాతంత్ర్యము

**"ఆ కాలమున మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలోనుండి రప్పించి, మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును నడిపింతును. నిజముగా భూమి మీదనున్న జనులందరి దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచిపేరును తెప్పింతును. ఇదే యెహోవా వాక్కు. (జెఫన్యా 3: 20)."**

మనకు స్వాతంత్ర్యము లభించి 70 సంవత్సరాలు గడచినాయి. బ్రిటీష్ పరిపాలనలో బానిసలుగా బ్రతికిన మన భారతదేశ ప్రజలంతా చెరనుండి అనగా బానిస బ్రతుకునుండి విడిపించబడి స్వతంత్రులుగా మారారు. ఇతర దేశస్థులచేత పరిపాలించబడిన మనము ఈరోజు మనకు మనమే పరిపాలించుకుంటున్నాము. మనకు స్వేచ్ఛ లభించింది కాని ఇది నిజమైన స్వాతంత్ర్యము కాదు. శారీరక బంధకాలనుండి విడిపించబడ్డాము కాని ఆత్మకు వున్న బంధకాలనుండి ప్రజలు విడిపింపబడలేదు. పాపపు దాస్యపు కాడిక్రింద సాతానుచేతిలో బానిసలుగా వుండి సాతాను చెరనుండి విడుదల పొందని ప్రజలు అనేకులు వున్నారు. అయితే ఈనాడు మన ప్రభువు పలికే మాట ఏమిటంటే నిజమైన స్వాతంత్ర్యము అనగా సాతాను చెరనుండి, పాపం నుండి ఆత్మకు విడుదల నిచ్చి మీకు మంచి పేరును ఖ్యాతిని

కలుగజేస్తానని వాగ్ధానం చేస్తున్నాడు. సాతాను చేతిలో బానిసలుగా వుండి పాపపు బంధకాలతో కట్టబడివున్న ప్రజలు స్వతంత్రులుగా మారాలంటే, సాతాను చెరలోనుండి విడిపించగల శక్తి మన యేసయ్య ఒక్కనికే కలదు. అందుకే పాపపు చెరనుండి ప్రజలను విడిపించడానికి తాన సిలువ మరణం ద్వార తన రక్తాన్ని ప్రోక్షించాడు. ఆ రక్తములో కడుగబడినవారికే నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది. వారే చెరనుండి విడుదల పొందినవారు. వారే నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందినవారు. యేసురక్తము ప్రతిపాపము నుండి విడిపించి మనలను పవిత్రులుగా చేయును.

అలాగే మన మూలపితరులైన ఇశ్రాయేలు ప్రజలజీవితమును పరిశీలించినట్లయితే వారందరు కూడా చెరలో బ్రతికిన వారు. ఒక సంవత్సరము లేదా రెండు సంవత్సరాలు కాదు. దాదాపు 400 సంవత్సరాలు ఐగుప్తు దేశములో బానిస బ్రతుకు బ్రతికారు. బానిస బ్రతుకు ఎంత ఘోరంగా ఎంత కఠినంగా ఉంటుందో చెప్పాలంటే బానిస బ్రతుకు గురించి ఒకసారి చరిత్రను తిరిగి చూస్తే అసలు బ్రతకడమే వ్యర్థం, చావడమే మేలు అన్నట్టుగా ఉంటుంది ఈ బానిస బ్రతుకు. అంతే కాదు ఇశ్రాయేలు ప్రజలు వారు చేసిన పాపాన్ని బట్టి 70 సంవత్సరములు నెబుకద్నెజరు మహారాజు చేతిలో బానిసలుగా జీవించారు. ఈ బానిస బ్రతుకు ఎంత ఘోరాతి ఘోరంగా ఉంటుందో వినుటవేరు అనుభవించుట వేరు. ఆదికాలములో వస్తువులను కొన్నట్లుగా బానిసలను కొనేవారు. ఇటువంటి బానిస బ్రతుకులో ఇశ్రాయేలు ప్రజలు భయంకరమైన బాధలు అనుభవించారు. చెరనుండి అనగా ఆ బానిస బ్రతుకు నుండి విడిపించబడినవారే ఈరోజు మనంచూస్తున్న ఇశ్రాయేలు ప్రజలు. వీరిని ప్రభువు చెరలోనుండి విడిపించి ఒక్కచోట (ఇశ్రాయేలు దేశముగా) సమకూర్చి నడిపిస్తున్నాడు. ప్రపంచ దేశాలన్నిటిలో ఇశ్రాయేలు దేశానికి యూదా ప్రజలకు మంచిపేరును ఖ్యాతిని దేవుడు కలుగజేసాడు. ఈరోజు వారు స్వతంత్రులుగా వున్నారు. ఈరోజు ప్రపంచానికి ఆశీర్వాదకరముగా వున్నారు.

మనము కూడా ఒకప్పుడు బానిసలమే! పాస్టర్‌గారు మీరు మమ్మల్ని

బానిసలు అని అంటున్నారు. మేము ఎలా బానిసలము? అని మీరు అనుకోవచ్చు, పాపం చేసే ప్రతిఒక్కరు సాతానుకు బానిసలే. కొందరు త్రాగుడుకి బానిస, కొందరు వ్యభిచారానికి బానిస, కొందరు జూదానికి బానిస, కొందరు అబద్దాలకు బానిస ఈవిధముగా పాపానికి దురలవాట్లకు విగ్రహారాధనకు బలి అయిన వారంతా బానిసలే. మానవుడు జన్మపాపి, కర్మపాపి. పాపంలో పుట్టిన ప్రతిఒక్కడు సాతానుకు బానిసగా ఉన్నాడు. నిన్న మొన్నటివరకు నిన్ను పరిపాలించినది సాతానే. సాతానుడు నీ ఇంటిని, నీ శరీరాన్ని పరిపాలించాడు. అందుకే నీ చూపులు, నీ నోరు, నీ తలంపులు, నీ క్రియలు అన్ని అపవిత్రమైనవి. నీవు విమోచింపబడలేదు. దాస్యపు కాడిక్రింద ఇన్నిరోజులు నలిగిపోయావు. పాపానికి బానిసై, వ్యభిచారానికి బానిసై, సినిమాలకు బానిసై, దొంగతనాలకు బానిసై, లంచాలకుబానిసై, అబద్దాలకు బానిసై, మోసాలకు బానిసై, దురాశలకు బానిసై బానిస బ్రతుకు బ్రతికిన మనలను, సాతాను చెరలో ఉన్న మనకొరకు దేవుడు తన పరిశుద్ధరక్తాన్ని కార్చి సిలువ త్యాగము చేసి మనలను విడిపించాడు. ఈరోజు మనందరం సజీవుల లెక్కలో ఉన్నామంటే దానికి కారణం దేవుడు మనలను పాపపు ఊబిలో నుండి, ఆ వేటగాని ఉరిలోనుండి విడిపించి నడిపిస్తున్నాడు. మనం దేవునిచేత విమోచింపబడినవారము. ఇంకా ఈ లోకములో చాలామంది పాపములో, విగ్రహారాధనలో జీవిస్తున్నారు వారు ఇంకా సాతాను యొక్క చెరలోనే బంధీలుగా, బానిసలుగా ఉన్నారు. వారికి నిజమైన స్వాతంత్ర్యము కలుగలేదు. వారికి మంచి ఇండ్లు ఉన్నాయి, మంచి కార్లున్నాయి, డబ్బు, పలుకుబడులు, ఈలోక సుఖ, సౌకర్యాలు అన్ని ఉన్నాయి. ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు ఉన్నాయి. కాని వారు విమోచింపబడలేదు గనుక వారు సాతాను చేతిలోనే చెరపట్టబడినవారుగా ఉన్నారు. అందుకే వారికుటుంబములో భయంకరమైన శాపం, అసమాధానం, మాంత్రిక శక్తులు, గొడవలు, కలవరం భయానక పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

ఒకప్పుడు ఇలాంటి పరిస్థితుల్లో నీవు నీ కుటుంబం జీవించేది. ఈనాడు ప్రభువు మిమ్మల్ని ఆచెరలోనుండి విడిపించి దేవుని సంఘములో మిమ్మల్ని

స్థిరపరిచాడు. అందుకే  లేఖనాలలో వ్రాయబడి వుంది

**నేను మిమ్మును చెరలోనుండి రప్పించి, మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును నడిపింతును. (జెఫన్యా 3: 20).”**

ప్రభువు నిన్ను సాతానుచెరనుండి విడిపించి ఈరోజు నిన్ను సంఘములో సమకూర్చాడు. ఇదే సమకూర్పు. ఒక సంఘముగా సమకూర్చబడ్డాము. ఎక్కడో పుట్టిన మనలను అది ఏకులమైనా, ఏ జాతిలో పుట్టిన వారైనా ఏ గ్రామములో నివసించే వారైనా నీ రంగువేరు నీ భాషవేరు, నీ ఆచారాలు వేరు, నీ పద్ధతులువేరు అయినా నీవు క్రీస్తు శరీరముగా ఆయన సంఘముగా సమకూర్చబడ్డావు. నీ జీవితమంతా శాపంగా దరిద్రముగా ఎన్నో కష్టాలు అనుభవించి, ఎన్నో అప్పులు, ఎన్నో రోగాలు ఎన్నో భయంకరమైన శోధనలు నీ కుటుంబాన్ని పీడిస్తుండగా ఎవరైనా కనికరిస్తే మంచిది అని ఏడ్చి కన్నీరు కార్చావు. నీ కన్నీరును, నీ బాధను నీ గుండెల్లో మండుతున్న వేదనను ప్రభువు చూసాడు. నిన్ను సృష్టించిన దేవుడు నీవు ఏడుస్తూ ఉంటే మౌనముగా ఉండేవాడు కాదు. నీవు బాధపడడం ఆయనకు ఇష్టంలేదు. ఆయన అందరికి పరమతండ్రి. గనుక నీవు దేవున్ని ఎరగకముందే, మాంత్రిక శక్తులు నిన్ను బాధపెడుతుంటే ప్రభువు నిన్ను నీ కుటుంబాన్ని చూసాడు. ప్రభువు నీ కన్నీటిని నీ కష్టాన్ని నీ రోగాన్ని చూసాడు. తల్లి గర్భములో వున్నప్పుడే ప్రభువు నిన్ను చూసాడు. చూసిన దేవుడు నిన్ను ఆ బాధలో నుండి  ఆ కష్టములోనుండి, ఆ కన్నీటిలోయలో నుండి బయటకు తీసుకువచ్చి ఇదిగో దేవుని సంఘములో సమకూర్చాడు.

నీవు సమకూర్చబడిన బిడ్డవు. నీవు సాధరణమైన వ్యక్తివి కాదు. నీవు దేవుని దృష్టిలో ఉన్నావు. కాబట్టి ఈరోజు నీవు సజీవుల లెక్కలో ఉన్నావు. ఏదిక్కు లేకుండా అలమటిస్తున్న నీ ఇంటివైపు వచ్చాడు. నీ గృహములో ప్రవేశించాడు. ఇతరులెందరో బాగుపడ్డారు నేనుకూడా దేవుని మందిరం వెళ్తితే బాగుపడ్తాను అని యేసయ్య నీ హృదయాన్ని ప్రేరేపించాడు. అప్పుడు యేసయ్య గురించి తెలుసుకోవడానికి వచ్చావు, యేసయ్య ఇచ్చే స్వస్థతను రక్షణను పొంది సాతాను చెరలోనుండి

విడిపించబడ్డావు. జీవము కలిగిన దేవుని సంఘములో సమకూర్చబడ్డావు.

ఇప్పుడు మీరు చెరలోనుండి విడిపించబడిన వారు. కావున నీ పద్ధతులు వేరు, నీ ఆచారాలు వేరు, అయినా ఒకే ఆత్మ, ఒకే పాట, ఒకే దేవుడు, ఒకే బాప్తీస్మం, ఒకే సేవకుడు ఒకే అభిషేకము కలిగిన స్థలములోనికి దేవుడు తీసుకువచ్చాడు. రకరకాలుగా ఉన్న నీ భాష, నీ పద్ధతులు మారిపోయి ఇప్పుడు నీ పద్ధతులన్ని యేసయ్య పద్ధతులుగా మారిపోయాయి. నీపాట యేసయ్య పాటగా, నీ భాష యేసయ్య బాషగా నీ నడక యేసయ్య నడకగా మారింది.

చెరలోనుండి విడిపించి నిన్ను సమకూర్చిన దేవుడు ఇప్పుడు నిన్ను నడిపిస్తాడు. ఈ భయంకరమైన లోకములో నడవడం నీకు తెలియదు. నీ ముందురాళ్ళు ఉన్నాయి, ముందు పాములు ఉన్నాయి, ముందు ముళ్ళు ఉన్నాయి, ముందు గుంటలు, పాపపు ఊబి, కరువు, క్యాన్సర్, మరణకరమైన రోగాలు వ్యాధులు అపాయాలు నీ ముందుఉన్నాయి. వాటిని తప్పించుకొని ఎలానడవాలో నీకు తెలియదు. నీ భవిష్యత్‌లో ఎలా నడవాలో, నీ ముందు ఉన్నరోజు ఎలా జీవించాలో నీకు తెలియదు. తెలుసు తెలుసని నీ అంతట నీవు అడుగుపెడితే గోతిలో పాపపు ఊబిలో పడక తప్పదు. నాకు నా బంధువులు ఉన్నారు నాకు నా స్నేహితులు ఉన్నారు, ఏ అపాయమైనా, ఏలాంటి పరిస్థితి అయినా వారు నన్ను తప్పిస్తారు, వారు నన్ను నడిపిస్తారు, అన్ని సమయాల్లో వారే నాకు అండగా తోడుగా ఉంటారు అని నీవు మనుష్యులపై ఆధారపడినట్లయితే ఏదో ఒకరోజున వారు నిన్ను మోసం చేయక తప్పదు. నీవు సాతాను ఊబిలో పడకతప్పదు.

కాబట్టి అన్ని పరిస్థితులలో నీవు నమ్మదగిన యేసయ్యవైపు చూస్తే ఆయన నీ కన్నీటిని తుడిచి, నిన్ను ఆదరించువాడు. ఒక తండ్రి తన చిన్న కుమారున్ని కుమార్తెను చెయ్యిపట్టుకొని నడిపించిన రీతిగా ఆయన నిన్ను సురక్షితమైన మార్గాలలో నడిపిస్తాడు.

మోషే అంటాడు ప్రభువా మమ్మల్ని కానాను దేశానికి వెళ్ళమని అంటున్నావు. నీవు వస్తావా? రావా? నీవు వస్తానంటే మేము ప్రయాణిస్తాము. నీవు రానని

అంటే వెళ్లము. ఆదినాల్లో మోషే చాలా జ్ఞానం గలవాడు, యుద్ధనైపుణ్యం గలవాడు, ఉన్నత విద్యలు అభ్యసించిన మోషే అంటున్నాడు ప్రభువా నా జ్ఞానాన్ని బట్టి నేను నడువలేను నా బలాన్నిబట్టి నడువలేనయ్యా నీవు నడిపిస్తేనే మేము నడువగలము. నీ సన్నిధి మాతో రానియెడల మేము వెళ్లము అంటున్నాడు అప్పుడు దేవుడు అంటున్నాడు నా సన్నిధి నీకు తోడుగా వచ్చును అని చెప్పి 40 సంవత్సరాలు చెయిపట్టుకొని నడిపించాడు. గనుక రాత్రిపగలు వారుప్రయాణం చేసారు. ఆ అరణ్యములో ఏ సింహం వారికి హానిచేయలేదు. ఏజంతువు వారిని తాకలేవు. ఏపాము ఏ విషపు జీవి వారికి ఎలాంటి హాని చేయలేదు. వారి కాళ్లువాయలేదు, వారి బట్టలు చినగలేవు. కారణం ఇశ్రాయేలును నడిపించేవాడు కునుకడు నిదురపోడు.

నీవు ఎవరిద్వారా నడిపించబడాలని కోరుతున్నావు? దేవుడే నీ చెయ్యి పట్టుకొని నిన్ను అడుగడుగునా కాపాడుకుంటూ నిన్ను గమ్యానికి చేర్చడం నీకు ఇష్టమేనా? మన మూల పితరులను నడిపించిన దేవుడు ఈరోజు మనతో మాట్లాడుతున్నాడు. నేను మిమ్మల్ని నడిపిస్తాను. రేపు ఏమిజరగబోతుందో ప్రభువుకు తెలుసు. నేను నిన్ను నడిపిస్తే నీ ముందున్న అపాయాలు తొలగించి, నీ అడుగులను నేను స్థిరపరచి, బలపరచి నీ అడుగులను కాపాడి గుంటలో, ఊబిలో మరణకరమైన మర్గాలలో నీ అడుగులు పడకుండా నిన్ను గమ్యానికి చేరుస్తానని అంటున్నాడు. చాలామంది ప్రభువు వారిని నడిపిస్తానంటే వారు ఇష్టపడరు. ఎప్పుడు వారి మనస్సుకు తోచినట్లు హృదయం చెప్పినట్లుగానే స్వంతగా నడచి శాపాన్ని అనుభవిస్తున్నవారు చాలామంది ఉన్నారు.

యేసయ్య నడిపించక ముందు పేతురు సముద్రంలోనికి వెళ్లి వలవేసాడు. ఒక్కచేప కూడ వలలో పడలేదు. రాత్రంతా కష్టపడినా ప్రయోజనం లేకుండా పోయింది. యేసయ్య పేతురుతో అన్నాడు రా మళ్లీ చేపలు పడదాం. పేతురు అంటాడు - అయ్యా రాత్రంతా పట్టినాము చేపలు పడలేదు. యేసయ్య అంటున్నాడు నేను చెప్పినట్లుగా చెయ్యి లోతునకు నీ పడవ నడుపు ఇప్పుడు వలవేయి అనగానే

పేతురు యేసయ్య మాటకులోబడి వలవేసి పైకిలాగితే వల రావడం లేదు. ఏదో రాళ్ళల్లో వల చిక్కుకుపోయింది, లేదా వలలో మొసలిపడిందని అనుకున్నాడు. ఎందుకంటే పేతురు పుట్టుకనుండి బేస్తవాడు. అంత బరువైనది తన అనుభవములో ఎప్పుడూ చూసి ఉండడు. కాని పైకిలాగినకొద్ది చేపలు విస్తారముగా వలనిండా పడ్డాయి. పడవ మొత్తం కూడా చేపలతో నిండింది. యేసయ్య నడిపిస్తే అలా వుంటుంది. నీ జీవితములో ఎప్పుడైనా నీవు ఇలాంటి అనుభవం కలిగియున్నావా? యేసు నీతో ఉంటే నీ పంట సమృద్ధి నీ జీతము సమృద్ధి, నీ ఆరోగ్యం సమృద్ధి, నీ కష్టార్జితమును దేవుడు దీవించి ఆశీర్వదిస్తాడు.

యేసయ్య నిన్ను నడిపించకపోతే నీవు ఎంత శ్రమపడినా నీకు ప్రతిఫలం ఉండదు. నీకు నీవే ఆశీర్వాదకరంగా ఉండలేవు. ప్రభువు లేకుండా విత్తనంవేస్తే పంటలు పండుతాయా? ప్రభువు లేకుండా ఉద్యోగం చేస్తే, దీవెనకరంగా ఉంటుందా? ఏ చదువు చదివినా, ఏ వ్యాపారం చేసినా అది దీవెనకరముగా ఉండదు. యేసు లేకుండా నీవు నీ జీవితములో ఏదో సాధించాలని అనుకుంటున్నావు. యేసయ్యలేకుంటే జీవితం అంతా సున్నా. యేసులేని జీవితం ఎంత ధౌర్భాగ్యముగా ఉంటుందో దానిని ఊహించలేము వర్ణించలేము. ప్రతిరోజు ప్రతిక్షణం యేసయ్యే మనలను నడిపించాలి. ఆయన నడిపిస్తే ఆత్మీయ ప్రయాణములో మనలను ఉన్నతమైన స్థితిలోనికి తీసుకువెళ్తాడు.

ఈ ఆత్మీయ జీవితము అనేది ఎలాంటిదంటే సముద్రంలో ప్రయాణిస్తున్న ఓడ లాంటిది. ఎప్పుడు ఎలాంటి ఫెనుగాలులు ఎదురవుతాయో తెలియదు. ఎప్పుడు ఎలాంటి అలలు నిన్ను ముంచి వేస్తాయో నీకు తెలియదు. ఎలాంటి ప్రమాదం నీ ముందు పొంచివుంటుందో నీకు తెలియదు. గమ్యము ఎటువైపు ఉందో నీకు తెలియదు. గనుక ఆ ఓడ గమ్యానికి చేరలేదు మధ్యలోనే ప్రయాణం ముగిస్తుంది. నీ ఓడ గమ్యానికి చేరాలంటే యేసయ్యే ఆ ఓడను నడిపించాలి. మానవ శక్తితో ఈ ఆత్మీయప్రయాణం సాగదు. ఎన్ని రోజులని నీయంతట నీవు నడుస్తావు? సాతానువేసే ప్రతి పోరాటాన్ని నీ అంతట నీవు ఎదుర్కోలేవు. నీ శరీరానికి ఆయాసం

వస్తుంది సాతానుకు ఆయాసం రాదు. వాడు రాత్రింపగల్లు నీ మీద దాడిచేస్తునే ఉంటాడు. వాడుచేసే ఆ దాడిని, సాతాను పెట్టే పోరాటాలను నీవు అధిగమించాలి అంటే యేసయ్య నిన్ను నడిపించాలి. యేసయ్య నిన్ను నడిపించినప్పుడు చేరవలసిన గమ్యానికి నిన్ను నీ కుంటుంబాన్ని చేరుస్తాడు.

**"నిజముగా భూమి మీదనున్న జనులందరి దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచిపేరును తెప్పింతును. ఇదే యెహోవా వాక్కు. (జెఫన్యా 3: 20)."**

మన దేవుడు అబద్ధమాడే దేవుడు కాదు. స్థిరపరచి ఈ మాటలు ప్రభువు మాట్లాడుతున్నాడు. భూమ్యాకాశములు గతించినా దేవుని మాటలు గతించవు. నిజముగా నేను మీకు ఖ్యాతిని మంచిపేరును కలుగజేస్తాను. నీ గ్రామములో నీ పట్టణములో నీ దేశములో, నీ ప్రజల మధ్యలో నీకు ఖ్యాతిని కలుగజేస్తాను.

మొర్దెకైని హామాను చంపాలని అనుకున్నాడు. ఉరికంభం కూడా సిద్ధం చేసి పెట్టాడు. రాజు సముఖములో ఉన్న ఒక ప్రధానమంత్రి రోడ్డుమీద దీన స్థితిలో ఉన్న సామాన్యుని చంపడం పెద్ద పనేమి కాదు. ఉరికంభం సిద్ధంచేసి రాజుదగ్గరకు వస్తున్నాడు. అంతలో చాలా సంభాషణ రాజునగరిలో జరిగింది సబ్జెక్ట్ అంతా మారిపోయింది. ఎవరినైతే చంపాలని అనుకున్నాడో ఆ వ్యక్తికోసం దేవుడు రాజుతో మాట్లాడి శత్రువైన హామాను చేత మోర్దెకైని ఊరేగించునట్లుగా ఘనపరచునట్లుగా చేసాడు. రాత్రికి రాత్రే ఈ కార్యాలు చేసాడు. నీ జీవితములో అద్భుతం చేయడానికి దేవునికి ఒక్క క్షణం చాలు. నమ్ముట నీవలన అయితే నమ్మువానికి సమస్తమును సాధ్యమే. నీ కష్టాలను తొలగించి నీ కన్నీటిని తుడవడానికి ఒక క్షణం చాలు. చంపాలని అనుకున్న హామాను గుఱ్ఱం మీద మోర్దెకైని ఊరేగించాడు. తర్వాత ఎక్కడైతే ఉరికంభం సిద్ధం చేసాడో అదే ఉరికంబం మీద హామాను ఉరితీయబడ్డాడు. ఇప్పుడు మోర్దెకై ప్రధానమంత్రిగా మారాడు.

**"యూదుడైన మోర్దెకై రాజైన అహష్వేరోషునకు ప్రధానమంత్రిగా నుండి, తనవారందరితో సమాధానముగా మాటలాడుచు, తన జనులయొక్క క్షేమమును**

**విచారించువాడును యూదులలో గొప్పవాడునై తన దేశస్థులతో చాలామందికి ఇష్టుడుగా ఉండెను. (ఎస్తేరు : 20).”**

చాలామందికి ఇష్టుడుగా ఉన్నాడు, దేశములో చాలామంది దృష్టికి గొప్పవాడుగా అందరి దృష్టికి మంచిపేరు, ప్రఖ్యాతి కలిగింది. ఎవరినోట చూసిన ఆహా.... మొర్దెకై గారు ఎంత మంచి ప్రధానమంత్రి! ఎంత చక్కగా మమ్మల్ని పరిపాలిస్తున్నాడు! ఎవరినోట చూసిన మొర్దెకై మంచివాడని సాక్ష్యం వినబడుతుంది.

గమనించండి ఖ్యాతిని, మంచిపేరును ఒక బానిస బ్రతుకు బ్రతుకుతూ రోడ్డుమీద ఉన్న మొర్దెకైకి దేవుడు ఇచ్చాడు. దేవునియందు భయభక్తులు గల మొర్దెకైని ఆశీర్వదించిన దేవుడు ఖ్యాతిని మంచి పేరును మొర్దెకైకి ఇచ్చిన దేవుడు నీకు కూడా ఖ్యాతిని మంచిపేరును ఇస్తాడు.

దేవుడు చెప్పినట్లు ఆయన మార్గాలలో నీవు నడువు నీకు ఖ్యాతి మంచి పేరు కలుగుతుంది. వెండిబంగారములు సంపాదించడము కంటే మంచిపేరును సంపాదించడం గొప్పది. నీకు ఈ రోజు ఏ పేరు ఉంది? సంఘములో, సమాజములో ఏలాంటిపేరు నీకు వుంది. అన్యునిగా వున్నప్పుడు నీ పేరు నీ సాక్ష్యం అంతా కూడా చెడిపోయింది. ఒకప్పుడు నీవు త్రాగుబోతుగా, వ్యబిచారిగా, లంచగొండిగా, మోసగానిగా, గర్విష్టునిగా, గర్విష్టురాలిగా అనేక పేర్లు నీకు ఒకప్పుడు వున్నాయి. కాని ఇప్పడు నీవు దేవునికి ఇష్టమైన మార్గాలలో నడుస్తున్నావు గనుక నీకు మంచిపేరును దేవుడు ఇస్తున్నాడు. ఏమిటి ఇంత ఆశ్చర్యకరంగా ఈ బ్రదర్ మారిపోయాడే! ఒకప్పుడు ఇతను త్రాగుబోతు ఈరోజు ఇంతటి మార్పు ఎలా వచ్చింది? అనే సాక్ష్యం నీ ఇరుగుపొరుగువారు నీ గురించి పలుకుతారు. ఈరోజు నీకు ఎలాంటి పేరు ఉన్నది? దేవునిబిడ్డలకు సంఘములోనైనా సమాజములోనైనా మంచిపేరు రావాలి. నిన్ను చూసి నలుగురు మెచ్చుకోవాలి. చాలామంది మంచిపేరుకోసం చూడరు. వారికి ఎప్పుడు డబ్బుకావాలి. డబ్బుకోసం ఏదైనా చేస్తారు. డబ్బుకోసం ఎంతటి నీచ కార్యాలైనా చేయడానికి వారు

ముందుకు వస్తారు.   డబ్బుకాదు మంచి పేరు ముఖ్యం. నీ మంచి సాక్ష్యం ముఖ్యం.

మన యేసయ్య గురించి వీధివీధిలో వినిపించింది. నజరేయుడైన యేసును మేము చూసాము. ఆయన మాట్లాడితే దయగల మాటలు విన్నాము. ఆయన తాకిన ఐదురొట్టెలు వేలమందికి ఆహారముగా మారినాయి. ఎంత దయగల దేవుడు, ఎంత దయగల మాటలు అని యేసయ్య ఖ్యాతి ఊరు ఊరు దాటి మనదేశానికి కూడా వచ్చింది. ప్రపంచమంతా యేసయ్యఖ్యాతే వినిపిస్తుంది. ఏదేశానికి వెళ్లిన యేసును ఆరాధించేవారు ఉన్నారు. అది ఏప్రాంతమైనా దేవున్ని ఆరాధించేవారు ఉన్నారు. ప్రపంచమంతా యేసయ్యనే ఆరాధిస్తుంది. ఇలా రకరకాల జాతులవారు, రకరకాలైన వర్గాలకు చెందిన ప్రజలు ఒకే దేవున్ని ఆరాధించే దేవుడు ఎవరంటే ఆయన యేసు ప్రభువే అని చెప్పకతప్పదు. ఈరోజు యేసయ్యను సర్వలోకం నమస్కరించి, పూజించి, ఆరాధించి ఘనపరుస్తుంది. అలాంటి ఖ్యాతిగల దేవుడు యేసుప్రభువు ఒక్కడే. అలాంటి ఖ్యాతిగల దేవుడు నీకు ఖ్యాతిని మంచిపేరును ఇస్తాడు. నీవు చేయవలసింది ఒక్కటే నీ స్వంత ఆలోచన వదిలి వాక్యానుసారంగా దేవుడు నడిపించే మార్గములో నడువు. ఆయన నడిపిస్తే మంచిపేరు ఖ్యాతి నీకు కలుగుతుంది దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

**గమనిక :**

* ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా  ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.
* మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు **9390011485 - S.M.S** చేసినచో మీకు పత్రిక పంపించబడును.
* లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను**
**ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు**

**M.Jayaraju SBI-Bank Branch: Nirmal**
**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405**

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమైయున్నారు

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2 .పరిశుద్ధత గుర్చి దర్శనము
3 .రమ్యమైన గుడారము
4 .దహించు అగ్ని
5 .ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21.జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi ministries, Nirmal**